స్వాతంత్ర్య సంగ్రామ సేనాని



స్వాతంత్ర్య సంగ్రామ సేనాని
పండిత శ్రీరామశర్మ ఆచార్య

హిందీ మూలం:

బ్రహ్మవర్చస్



ప్రచురణ:

గాయత్రీ శక్తిపీఠం, నారాకోడూరు

గుంటూరు జిల్లా - 522 212

ఫోన్: 0863-534440

స్వాతంత్ర్య సంగ్రామ సేనాని
పండిత శ్రీరామశర్మ ఆచార్య

సుప్రసిద్ధ స్వతంత్ర సంగ్రామ సేనాని, జాతీయ మహాత్ముడు పండిత శ్రీరామశర్మ ఆచార్య ఉరఫ్ శ్రీరామ మత్త్ (వారు రాజకీయాలలో ఈ పేరున పిలవబడుతూ వుండేవారు), ఆగ్రా జిల్లాలో ఆవల్‌ఖేడా అనే గ్రామములో 1911సం॥ నందు ఒక బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. ఆవల్‌ఖేడా గ్రామము ఆగ్రా జిల్లాలో స్వతంత్ర సంగ్రామమునకు ప్రముఖ స్థానముగా వుండేది. వారి కుటుంబము ఆ ప్రాంతమునందు ప్రసిద్ధి చెందిన పురోహిత బ్రాహ్మణ వంశమునకు సంబంధించినది. కాని బాలుడైన శ్రీరామ్ ప్రారంభము నుండియే ఈ కులసంబంధమైన అహంకారమునకు అతీతముగా వుండేవాడు. ఈ విషయంలో వారు కబీరు నుండి చాలా ప్రభావితులయ్యారు. వారు కబీరు పట్ల తమ నిష్ఠను తెలియ చేస్తూ బాల్యములోనే తన గ్రామములో ఒక నేత మగ్గమును ప్రారభించారు. అచ్చటికి గ్రామములలోని పిల్లలను పిలిచి వారికి నేర్పించేవారు. తన ఇంటి వారందరూ తీవ్రముగా వ్యతిరేకించినప్పటికీ, వారు తన గ్రామములో ఒక వృద్ధ హరిజనమహిళకు (ఆమె జీవించి వున్నంతకాలము) స్వయముగా తన చేతులతో సేవ చేశారు. తమ ఇంటినుండి భోజనంకూడా తీసుకువెళ్ళి పెడుతూవుండేవారు. హరిజన సేవ మరియు స్వదేశీ ఉద్యమము, రెండూ వారికి వారసత్వముగా లభించియుండెను.

సత్యాగ్రహము వారి జీవితములో అణువణువునా నిండియుండెను. స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొనుట వారింటివారికి నచ్చలేదు. చిన్న వయస్సులోనే వివాహం అయింది. అత్తగారింటిలో వారు కూడా సహకరించేవారు కాదు. వారి మీద పూర్తిగా కాపలా

ఏర్పాటుచేశారు. కాని ఒక రోజున బహిర్భూమికి వెళ్లాలనే సాకుతో ఇంటి నుండి చెంబుతీసుకొని బయలుదేరి నిక్కరు-బనియన్‌తోనే నేరుగా "ఆగ్రా కాంగ్రెస్ స్వయంసేవకులను చేర్చుకునే కార్యలయానికి" చేరారు. వారి అంతఃప్రేరణ చాల తీవ్రముగా వుండినది. అందువలన వారు ఏ విధమైన అడ్డంకి ముందు ఎప్పుడు తలవంచలేదు.

ఆగ్రా జిల్లా స్వతంత్ర పోరాటము 1857లోనే గదర్ అనే గ్రామములో ప్రారంభమయింది. అపుడు ఆగ్రాలోని విప్లవకారులు ఆంగ్లేయులకు ముఖ్యమైన సైన్య స్థావరము మీద ఆక్రమణ చేయుటకు 30 కి.మీ దీర్ఘయాత్ర చేశారు. జూలై 5న భయంకర పోరాటం జరిగింది. సుచేతా అనే పేరుగల ఈ గ్రామము ఫతేపూర్ సిక్రి మార్గములో వుంటుంది. అక్కడ నేటికి కూడ త్రవ్వకాలలో అమర వీరుల ఎముకలు కనపడుతున్నాయి. అవి స్వతంత్ర పోరాటంలో ఈజిల్లా చూపిన సాహసాన్ని గుర్తుచేస్తున్నాయి.

1919లో రౌలట్ చట్టం రావడముతో పాటు ఇక్కడ స్వతంత్ర పోరాటము యొక్క నూతన అధ్యాయము ప్రారంభమైనది. దానిని లోకమాన్య తిలక్, మహాత్మగాంధి, హృదయనాథ్ కుంజ్ మొదలైన వారు బాగా ప్రోత్సహించారు. 1923-24లో శ్రీకృష్ణదత్త పాలీవాల్ గారు ప్రవేశించడము, వారిచే "సైనిక్ సైనిక్" అనే పత్రిక విడుదల కావడంతో ఇక్కడ కాంగ్రెస్ సంఘటిత మైనది. ఈజిల్లాలో విస్తృతంగా స్వతంత్రపోరాటం ప్రారంభమైనది. మహాత్మాగాంధీ గారు దేశమంతట పర్యటన చేసి, విద్యార్థులలో బానిస సంకెళ్లను దృఢపరిచే ఆంగ్ల విద్యా పద్ధతి పట్ల వ్యతిరేకతను రెచ్చకొట్టారు. అప్పడే శ్రీరామశర్మ ఆచార్యగారి హృదయములో స్వతంత్రాగ్ని ప్రజ్వరిల్లినది. గాంధీగారి పిలుపునకు దేశమంతటా విస్తృతమైన ప్రతిక్రియ చెలరేగింది. పూజ్య ఆచార్యగారు కూడా ఆభావనకు దూరముగా ఉండగలరా? వారు అప్పటివరకుప్రైమరి విద్య మాత్రమే

పూర్తిచేయగలిగారు. ఆయన పాఠశాలకు వెళ్ళి చదవడం నిలిపి వేశారు. ఇంటివద్దనే ఉండి సంస్కృత భాష, మన భారతీయ ఆర్ష గ్రంధములు, ముఖ్యముగా మహాపురుషుల జీవితములు మరియు రాజకీయ నాయకుల ఉపన్యాసములు చదువుటలో లగ్నమయ్యారు. విశ్వకవి రవీంద్రనాధ్ ఠాగూర్ గారు కూడా ఏపాఠశాలలోను చదవలేదు. వారి జ్ఞానము స్వార్జితమే. పూజ్య ఆచార్యుల వారి విద్య కూడా ఈ శ్రేణికి చెందినదే. దానివలన వారి హృదయములో స్వాభిమానము మరియు స్వతంత్రాగ్ని తీవ్రమైన వేగముతో ప్రజ్వరిల్లినది. రాజకీయ నాయకుల ఉపన్యాసములు వినుటకు ఆయన చాలా దూరము వెళ్ళేవారు. స్వయం సేవకుడిగా చేరిన తర్వాత నుండి, ఆగ్రాయే వారి కార్యక్రమములకు ముఖ్య కేంద్రము అయినది.

స్వతంత్ర పోరాట ప్రారంభము

శ్రీ పాలీవాల్ గారు "దైనిక్ సైనిక్" పత్రికను స్థాపించారు. ఇక్కడ నుండియే పూజ్యఆచార్యులవారి క్రియాత్మక జీవితము ప్రారంభమైనది. వారు ప్రెస్ పని కంపోజింగ్, ప్రూఫ్‌రీడింగ్ రచన మొదలైనవి ప్రారంభించారు. తన పని ఎంతో శ్రద్ధ, నిష్ఠ మరియు కుశలతా పూర్వకముగా చేస్తూండేవారు. ఇది చూచి అందరికి ఆశ్చర్యం కలుగుతుండేది. స్వభావము యొక్క సౌమ్యత వలన వారు కేవలము దైనిక్ సైనిక్ కుటుంబమునకు ఎంతో కావలసిన వాడు కావడమే కాకుండా, శ్రీకృష్ణదత్త పాలీవాల్ గారి విశేష కృపాపాత్రుడు కూడా అయినాడు. వారు బాబూ గులాబ్‌రాయ్ ఎమ్.ఎ గారి వ్యాసములు చదివి రచనాసక్తిని అభివృద్ధి చేసుకున్నారు.

వారి విప్లవాత్మక గీతములు కేవలము "దైనిక్ సైనిక్" లో ముద్రింపబడడమే కాకుండా కాన్పూర్ నుండి వెలువడే "విద్యార్థి" అనే పత్రికలో కూడా క్రమపద్ధతిలో ముద్రితమవుతుండేవి. ఆపత్రిక సంపాదకుడు శ్రీగణేశ్‌శంకర్ విద్యార్థి. శ్రీ విద్యార్థిగారు వారిని

నిరంతరము ప్రోత్సహిస్తుండేవారు. దానివలన ప్రేరితులై వారు తమ గీతములను కలకత్తా నుండి వెలువడే "దైనిక్ విశ్వామిత్ర" కు కూడా పంపడము ప్రారంభించారు. ఈగీతములు మొత్తం బెంగాలులో విప్లవాగ్ని రగుల్కొలుపుటలో, అపూర్వ సహకారము అందించాయి. తరువాత 'కిస్మత్' 'మస్తాన్' వంటి ప్రసిద్ధ పత్రికలు కూడా వారి రచనలు ముద్రించటం ప్రారంభించాయి. ఈ గీతములు తరచుగా కాంగ్రెస్ కార్యక్రమములు, సమావేశములలో పాడబడుతుండేవి.

వారి ఈ గీతములు ఒకవైపు స్వతంత్ర సంగ్రామ సైనికులకు మనోబలాన్ని పెంచాయి. మరో వైపు విప్లవజ్వాలను కూడా తీవ్రముగా పెంచాయి. ఈ గీతములు 'దైనిక్ సైనిక్' లో 'మత్తప్రలాప్' అను శీర్షిక క్రింద క్రమపద్ధతిలో ముద్రింపబడుతుండేవి. వాటిని నేటికి కూడా చిరంజీవి గ్రంధాలయమున సురక్షితముగా భద్రపరచి ఉన్నారు.

వారి హృదయములో బాల్యము నుండి తీవ్రమైన విప్లవాగ్ని రగుల్కొన్న సంగతి వారి గీతములు తెలియచేస్తాయి. ఒక మరుపురాని సంఘటన ఇలా ఉన్నది- వారు బాహ్యముగా ఎంతో వినయము కలవారుగాను, సేవాభావము కలవారుగాను కనిపిస్తారు. ఒక పర్యాయము శ్రీబాలకృష్ణశర్మ నవీన్ ఆగ్రా వచ్చారు. వారు శ్రీ పాలీవాల్ గారితో ఇలా అన్నారు. -"నేను కాంగ్రెస్ నాయకులతో చాలా విసిగిపోయాను. నాకు గాంధీగారిచే ప్రభావితులైన మంచి స్వయం సేవకులను చూపండి". శ్రీ పాలీవాల్ గారు వారిని ఆచార్యుల వారి దగ్గరకు తీసుకువెళ్ళారు. వారితో ఇలా అన్నారు -"ఈ బాలుడు నిజమైన అర్ధములో కాంగ్రెస్ యొక్క స్వయం సేవకుడు". శ్రీనవీన్ గారు వొంగి వారి పాదములకు నమస్కరించబోయారు. అప్పటికి వారు వయస్సులో చాలా పెద్దవారు. సంకోచముతో శ్రీ ఆచార్యులవారు వెనుకకు జరుగగా నవీన్ గారు ఇలా అన్నారు- "నాయనా ఈనాడు దేశానికి నీలాంటి

స్వయం సేవకుల ఆవశ్యకత ఎంతైనా ఉన్నది". శ్రీనవీన్ గారి ఈమాటలను పూజ్య ఆచార్యులవారు సబర్మతికి వెళ్లి ధృవపరచడమే కాకుండా, జీవితమంతా స్వయం సేవకుడిగా గడిపారు. కోరిక లేకుండా ఏకనిష్ఠులై పని చేస్తుండక పోతే, 3500 పుస్తకముల రచన, వాటి ముద్రణ, క్రమ పద్ధతిలో 5,6 పత్రికల సంపాదకత్వము, ముద్రణ, దేశము యొక్క నలుమూలల యాత్ర, 3000 శక్తి పీఠములు 12,000 ప్రజ్ఞామండలుల స్థాపన మరియు 10,00,000 మంది అఖండజ్యోతి పరివారము యొక్క విస్తృత నిర్మాణము జరిగియుండేది కాదు.

పరమ విశ్వసనీయ స్వయం సేవకుడు

భారతదేశ సూచనా ప్రసార మంత్రి శ్రీ బాలకృష్ణ కేస్కర్. ఆనాడు ఆగ్రా ప్రదేశము నందలి కాంగ్రెస్ కోశాధికారిగా వుండేవారు. వారి వద్దకు గ్రామ గ్రామముల నుండి వసూలు చేసిన చందా సొమ్ము వస్తూవుండేది. ఒకానొక సమయమున ఆంగ్ల శాసనము కాంగ్రెస్‌ను చట్టవిరుద్ధమని ప్రకటించింది. అప్పుడు పెద్ద సంఖ్యలో జైలుకు వెళ్లే సత్యాగ్రహులను చేర్చుకొనవలసి వచ్చింది. అలాంటి వారి కుటుంబ నిర్వహణ కొరకు ముఖ్యముగా బిర్లా వంటి సంపన్నుల నుండి పెద్ద మొత్తములో చందా వస్తూవుండేది. ఈ ధనము రహస్యముగా వుంచి. ఎవరి కుటుంబాలలో ఇబ్బంది కలుగుచున్నదో తెలుసుకొని వారి వద్దకు ఆర్థిక సహాయము పంపవలసి వుండేది. శ్రీ కేస్కర్ గారికి అటువంటి పరిస్థితిలో కేవలము ఈ ధనమును రక్షించగలిగే వాడే కాకుండా, సమయా సమయములందు తిరిగి వచ్చినపుడు టీ, భోజనము ఏర్పాటు చెయ్యగలిగిన విశ్వసనీయ స్వయంసేవకుని ఆవశ్యకత ఏర్పడింది. వారు శ్రీపాలీవాల్ గారిని ఇటువంటి స్వయంసేవకుడు కావాలని

కోరినారు. శ్రీ పాలీవాల్ గారు ఈపని స్వయం సేవకుడైన శ్రీరామ మత్త్ (పండిత శ్రీరామశర్మ ఆచార్య) గారికి అప్పగించారు. పరమ పూజ్య ఆచార్యులవారు చిన్న వయస్సు అయినప్పటికి, వారు ఈకార్యము పూర్తి శ్రద్ధతో నిర్వహించారు. పూజ్య గురుదేవులు తమ సంస్మరణలను గురించి చెప్పేటప్పుడు, ఆపని చాలా కష్టమైనదిగా చెప్పేవారు. ఆగ్రాలో వకీలు గారి దయ్యాల మహలులో, వారికి ఒంటరిగా ఉండవలసి వస్తూ వుండేది. శ్రీ కేస్కర్‌గారు ఎప్పుడైనా అక్కడికి వచ్చినప్పుడు మాత్రమే వారికి ఒంటరితనము తప్పిపోతూ ఉండేది.

ప్రదేశ్ కాంగ్రెస్ వారికి వీరి స్వభావము బాగా తెలుసు. 1958లో వీరు మథురలో సహస్ర కుండీ యజ్ఞము చేయనారంభించినపుడు, అప్పటి ప్రధానమంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ గారు దానిని నిలుపుదల చెయ్యమని ఆదేశించారు. అవి ఆహార సమస్య తీవ్రముగా వున్న రోజులు. యజ్ఞములలో ఆహారము ఆహుతి చేస్తారని శ్రీ నెహ్రూగారి అభిప్రాయము.

ఈ విషయము డా॥సంపూర్ణానందగారికి తెలియగానే, వారు స్వయముగా జోక్యము కలిగించుకొని, శ్రీ నెహ్రూగారికి పూజ్య ఆచార్యులవారిని పరిచయం చేస్తూ యిలా అన్నారు- 'వారి వంటి జాతీయ శీలము గలిగిన వ్యక్తి లభించుట దుర్లభము. వారి ఏ పనైనా సందేహాస్పదము కాదు' యజ్ఞమునందు ఆహుతులుగా సమిధలు ఓషధులు వేస్తారని డా॥సంపూర్ణనందగారు నమ్మకము కలిగించినమీదట, నెహ్రూ గారు అంగీకరించారు. మథురలో జరిగిన ఈ సహస్రకుండీయ యాగము ఒక చారిత్రాత్మక ప్రణాళికగా విజయవంతమయినది. అందులో ఆకాలమునాటి లోక్‌సభాధ్యక్షులు శ్రీ అనంతశయనం అయ్యంగారితో సహా అనేకమంది గొప్ప రాజకీయ నాయకులు పాల్గొన్నారు. సామాజిక దురాచారముకు వ్యతిరేకముగా తమ అసాధారణమైన మనోబలము, మరియు

పురుషార్థ సహకారముతో ఒంటరి పోరాటము సాగించారు.

గాంధీగారు ఆగ్రాకు వచ్చారు

1929 ఆగస్టులో మహాత్మా గాంధీ ఆగ్రాకు వచ్చారు. వీరు అచ్చటచ్చట ఉపన్యాసములిచ్చి స్వతంత్రాగ్నిని రెచ్చగొట్టారు. ఎక్కువ సంఖ్యలో లాహోర్ సమావేశమునకు హాజరుకమ్మని, ప్రజలను ప్రోత్సహించారు. శ్రీ ఆచార్యులవారు యాత్రచేసి లాహోర్ చేరారు. అటు తరువాత నుండి కాంగ్రెస్ సమావేశములకు హాజరగుట వారికి ఒక నియమమయ్యెను. 21 డిసెంబర్ నాడు రావీ తీరమున జరిగిన కాంగ్రెస్ చారిత్రాత్మక సమావేశములో రాత్రి 12 గంటలకు పూర్ణ స్వరాజ్య ప్రస్థావన తీర్మానించడమైనది. అప్పుడు నలువైపుల నుండి చప్పట్లు మారు మ్రోగాయి. శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ గారు నృత్యం చేశారు. వారి ఈ పూర్వ దేశప్రేమ ఆచార్యులవారి హృదయంలో వారి పట్ల అంతులేని శ్రద్ధ కలిగించింది. వారు అప్పుడు 18సం॥ల నవయువకులు. వారు జవహర్ లాల్ గారిని ప్రశంసిస్తూ, అనేక పాటలు వ్రాశారు. అవి అనేక పత్రికలలో మొదటి పేజీలో ముద్రింపబడ్డాయి.

ఈ సమావేశములోనే 26 జనవరి,1930 నాడు స్వతంత్ర దినముగా ప్రకటించారు. దేశమంతటా ఊరేగింపులు, సభలు మొదలైనవి చేయుటకు నిర్ణయం తీసుకున్నారు. పూజ్యఆచార్యుల వారు ఎన్నో ఆశలతో ఆగ్రాకు తిరిగి వచ్చారు.

ఆరోజున ఆగ్రాలో కూడా చుంగీ కచ్చేరి ఎదుట పెద్ద సభ జరిగినది. మొత్తము పట్టణాన్ని త్రివర్ణ పతాకములతో అలంకరించారు. ఆసభలో దాదాపు 25 వేల మంది పాల్గొన్నారు. శ్రీకృష్ణదత్త పాలీవాల్ గారు పతాకము ఎగుర వేశారు. మూడవ ఝామున ఊరేగింపు బయలు దేరింది. దాని ఒక కొన ఫ్రీలస్టీ అయితే రెండవ కొన రావత్ పాడా. ఈ ఊరేగింపు సభగా మారింది

అక్కడ 40 వేల మంది ఉన్నారు. ఈవిధముగా స్వతంత్ర దినము ప్రతి గ్రామములో జరగాలని అక్కడే నిర్ణయించబడింది. పూజ్య ఆచార్యుల వారు అక్కడ నుండే ఉత్సాహముతో తన గ్రామము ఆవల్‌ఖేడా చేరారు. ఇంటింటితో సంపర్కము పెంచుకున్నారు. సంపూర్ణ స్వరాజ్య దినోత్సవములో పాల్గొనమని అందరిని గట్టిగా కోరారు. ఆవల్‌ఖేడాలో జరుపబడిన ఉత్సవమును చూచి శ్రీ రావత్ గారు కూడా గంతులు వేశారు. వారు ఎంతో సంతోషముతో యువకులైన 'మత్తే' గారిని ఆలింగనం చేసుకున్నారు.

ఆ తర్వాత సత్యాగ్రహము తుఫాను వేగమును ధరించింది. ముజఫల్‌ఖాన్ తోటలో సత్యాగ్రహ శిబిరము ప్రారంభించబడింది. అక్కడికి రాత్రింబవళ్ళు సత్యాగ్రహులు రాసాగిరి. నగరవాసులు వారి భోజనము మొదలైన వసతులలో ఏకొరత రానివ్వలేదు. ఇక్కడి నుండి పదిమంది చొప్పున సత్యాగ్రహులు ఉప్పు తయారు చేయుటకు వెళ్ళసాగిరి. పూజ్య ఆచార్యులవారు వారితో వెళ్ళుటకు మాటిమాటికి ప్రయత్నించారు, కాని శ్రీ పాలీవాల్ గారు తాను ఖైదు చేయబడినప్పుడు సైనిక్ ప్రెస్సు పని ఆగి పోతుందని వారికి నచ్చచెప్పి పోనివ్వలేదు. ఆరోజుల్లో వారు ఎంతో శ్రద్ధగా వార్తా పత్రిక పని నిర్వహిస్తూ వచ్చారు. ఆ సమయము ఎవరికి కూడా పాలీవాల్ గారు లేరని అనిపించేదేకాదు. ఇంత అయినప్పటికి వారికి సమయము దొరికినపుడు ఉప్పు తయారు చేసే సత్యాగ్రహులలో వెళ్ళి కలిసేవారు, ఉప్పు సత్యాగ్రహము ఆగ్రాలో ఎంత వేగముగా పెరిగిందంటే అప్పుడప్పుడు బజారులో ఉప్పు పర్వతాలు ఏర్పడుతూ ఉండేవి. ప్రజలు ఎంతో ఉల్లాసముగా చేతులతో ఉప్పు తీసుకెళ్ళుతుండేవారు. పూజ్య ఆచార్యులవారు ఈ సత్యా గ్రహ ఉద్యమమును రెచ్చగొట్టుటలో శ్రీ పాలీవాల్ గారికి రెండు చేతులుగా సహకరించారు.

మత్త్‌గారు అనగా దేశప్రేమతో మత్తెక్కిన వారు

ఆగ్రా జిల్లాలో అక్కడ నుండి దాదాపు 4కిలోమీటర్ల దూరములో జరార్ గ్రామము సత్యాగ్రహులకు ముఖ్య కేంద్రమైనది. దానిని కాంగ్రెస్ శిబిరము అని పిలిచేవారు. అప్పుడు ఆగ్రా కలెక్టర్‌గా శ్రీ విలియంసన్ వుండినారు. గ్రామ జమిందారు శ్రీ సూరజ్‌పాల్ సింగ్ ఆంగ్లేయులకు చాలా అనుకూలముగా వుండేవారు. వారిని పిలిచి విలియంసన్- 'కాంగ్రెస్ శిబిరము జరార్ నుండి తొలగించక పోతే, నీ జమిందారీ పోతుంది జాగ్రత్త' అని బెదిరించారు. అప్పుడు శ్రీ సూరజ్‌పాల్ సింగ్ తన గూండాలను తీసుకొని సత్యా గ్రహులను తీవ్రముగా కొట్టడం, కష్టపెట్టడం, మహిళలను అవమాన పరచడం, నగలు దోచుకోవడం ప్రారంభించారు. కాని సత్యాగ్రహులు కొంచెము గూడా చలించలేదు. ఒక రోజు శ్రీ చంద్‌దోనోరియాను తీవ్రముగా కొట్టారు. ఆయన మూర్ఛపోయారు. వారు చనిపోయారని భావించి వదిలి వేశారు. అనేక నెలల వరకు వారు ఆ మూర్ఛలోనే ఉండి బ్రతికి బయటపడ్డారు.

ఈ మధ్యలో పూజ్య ఆచార్యుల వారు, ఇతర సత్యాగ్రహులు శ్రీ రాంబాబు, టీకారామ్ పాలీవాల్ (పంజాబ్ సింహం), మూలచంద్, రామచంద్ర పాలీవాల్, అలీ ఠాకూర్, మేఘసింహ ఉమరేతా, మురారీలాల్, గీతమ్ సింగ్ మొదలైన వారు సంఘర్షణ కొనసాగించారు. ఒక రోజు విలియంసన్ తన పోలీసు బలగాన్ని తీసుకొని ఆక్రమణ చేశాడు. ఒక వైపు సూరజ్‌పాల్ సింగ్ గూండాలు మరోవైపున పోలీసులు, సత్యా గ్రహులను భయంకరముగా కొట్టారు. పూజ్య ఆచార్యుల వారి చేతులో పతాకం చూచారు పోలీసు అధికారులు. వారిని ఎంత తీవ్రముగా కొట్టారంటే, వారు ఆ దెబ్బలకు మూర్ఛ పోయి బురదలో పడిపోయారు. పతాకం మాత్రం నోటిలో వుండిపోయింది. వారి గుండెలమీద కాలుపెట్టి పోలీసులు జండాను

లాగగలిగారు. అది గూడా చిరిగిన స్థితిలో. ఆచార్యులవారు రాత్రి అంతా బురదలో పడిఉన్నారు. ప్రజలు ఆయన చనిపోయారని భావించారు. వారిని డాక్టరు వద్దకు తీసుకు వెళ్లారు. పతాకపు ముక్క అప్పటికి వారి నోటిలోనే వుండి పోయింది. ఉపచారము చేసి, వారికి తెలివి వచ్చినమీదటనే ఆ ముక్క తీయగలిగారు. అప్పటినుండియే వారి పేరు "మత్త్‌జీ" అనగా 'దేశప్రేమలో మత్తెక్కిన వారు' అనే పేరు వచ్చింది. అప్పటినుండి వారు ఈ పేరుతో పిలవబడసాగిరి. వైద్యము చేసే డాక్టర్లను కూడా రకరకాలుగా బాధించారు బ్రిటిషువారు. సత్యాగ్రహుల మీద కేసులు పెట్టారు. ఆచార్యులవారికి 6నెలల శిక్ష పడింది. అనేక అత్యాచారములు జరిగినప్పటికి జరార్ కాంగ్రెస్ శిబిరము పడగొట్టబడలేదు.

పూజ్య ఆచార్యుల వారు జైలు నుండి తిరిగి వచ్చే నాటికి, ప్రెస్ ఆర్డినెన్స్ ద్వారా "దైనిక్ సైనిక్" పత్రిక ప్రచురణ ఆపివేయబడినది. దానికి బదులుగా సైక్లోస్టైల్ ద్వారా 'సత్యాగ్రహ సమాచార్','సైనిక సహనాద్' మొదలగునవి ప్రారంభమయినాయి. అందుకు పూజ్య ఆచార్యుల వారు ఎంతో కృషిచేశారు. పరిపాలకులు అక్కడక్కడ దాడులు చేశారు, కాని ఎవ్వరినీ అరెస్టు చెయ్యలేక పోయారు. తరువాత అరెస్టులు జరిగాయి, జరిమానా విధించారు, శిక్షలు విధించారు, కాని పత్రికా ప్రచురణ కార్యమును విధముగాను ఆపలేకపోయారు.

పూజ్య ఆచార్యులు వారు సమర్పిత భావముతో ఉద్యమాలలో పాల్గొనసాగారు. శ్రీ మోతీలాల్ నెహ్రూగారి ఆహ్వానము మీద ప్రారంభమయిన విదేశీ వస్త్రములు మరియు బ్రిటీష్ వస్తువుల బహిష్కారములో వారు చాలా ఉత్సహంతో పని చేశారు. ఆగ్రా జిల్లా అన్నిజిల్లాలకంటే ముందుండి మత్తు పదార్థముల వాడకమునకు వ్యతిరేకముగా పికెటింగులు, కాపలాదారులు మరియు గుమస్తాల ద్వారా రాజీనామాలు చేయించుట, కళాశాలల్లో ధర్నాలు, బాలభారత

సభ, గ్రామ, గ్రామ ప్రచారము, సమానాంతర ప్రభుత్వాలను స్థాపించుటచేసింది. మరియు కిరావలీకాండలో ఆచార్యులవారి భూమిక ఒక తపించిన సైనికుని వంటిది. ఈ ఉద్యమములో క్రియాత్మకత వలన వారు 5 ఏప్రిల్ 1932 న ఖైదు చేయబడ్డారు, మే 16 వ తేదిన వారికి 6 మాసముల ఖైదు 25 రూ॥ జరిమానా శిక్ష విధించారు.

ఆగ్రాలో పన్ను నిలుపుదల ఉద్యమము

బార్డోలీ నుండి ఉద్యమించిన పన్ను నిలుపుదల ఉద్యమము యొక్క జ్వాలలు ఆగ్రాకు చేరాయి. దాని కొరకు శ్రీ కృష్ణదత్త పాలీవాల్ గారు ఝూన్సీ జైలు నుండి రాగానే ఆగ్రాలో ఈ ఉద్యమము తీవ్రరూపము ధరించినది. వారు ఈ కార్యక్రమమునకు గ్రామగ్రామము, తహసీలు స్థాయిలో సభలు ఏర్పాటుచేశారు. కాంగ్రెస్ కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. జమిందారులను ప్రభుత్వానికి లెక్కలు చూపవద్దని కోరారు. ఉద్యమమునకు కిరావలీ తహసీలులో రెండు గ్రామాలు బరోడా మరియు మిలావటీని ఎన్నుకున్నారు. పూజ్య ఆచార్యుల వారు నవంబరులో జైలు నుండి విడుదలై వచ్చేశారు. 20 డిసెంబర్ నాడు దీనిని గురించి ఊరేగింపులు, సభలు జరిగాయి. వాటిని చూచి బ్రిటిష్ ప్రభుత్వం భయపడి పోయింది. ఈ గ్రామములో ఏవిధమైన ఊరేగింపులు మొదలైనవి చేయుటకు వీలులేదని నిషేదాజ్ఞలు విధించింది, మరియు శ్రీ కృష్ణదత్త పాలీవాల్ గారు, శ్రీ జగన్ ప్రసాద్ గారు, రావత్‌గారు మరియు శ్రీ ద్వారకా ప్రసాద్ గారలను బరోడా వెళ్లకుండా నిషేధించారు.

పూజ్యఆచార్యుల వారికి ధార్మిక కార్యములలో ప్రత్యేక శ్రద్ధ వుండేది. ఏ ఉపాయము తోచనపుడు యజ్ఞమును అస్త్రముగా చేయమని సలహా ఇచ్చారు. ధార్మిక కార్యములో ప్రభుత్వము ఆటంకము కలిగించలేదు. ఈదృష్టితో పూజ్య ఆచార్యులవారు అక్కడ

విశాలమైన యజ్ఞమునకు ఏర్పాటు చేశారు. 20వ తేది సాయంకాలానికి పెద్ద సంఖ్యలో జనం అక్కడకు చేరారు. రాత్రిపూట ఏర్పాట్లు చూడడానికి శ్రీ రావత్‌గారు మరియు పాలీవాల్ గారు కూడా గుట్టుగా చేరారు. అన్ని విషయాలు తెలుసుకొని వారు గ్రామానికి దగ్గరలోనే సజ్జచేనులో దాగినారు. అక్కడ ఇద్దరు బాలుర సహాయముతో ఈ పన్ను వ్యతిరేక ఉద్యమంతో సంబంధము ఏర్పాటు చేసుకున్నారు. చాలా దూరము నుండి ప్రజలు ఈ అపూర్వ కార్యక్రమము చూడటానికి రాసాగారు. రైలు వారు బరోడాకు టికెట్టు ఇవ్వడము ఆపివేశారు. అప్పుడు ప్రజలు టికెట్టు లేకుండా రాసాగారు. పోలీసు వారు దాడి చేశారు, 144 సెక్షన్ విధించారు, ప్రసాదము దోచుకున్నారు. కొంతతిన్నారు, కొంత పెదజల్లారు కొంత కాలువలో పారవేశారు. ప్రజలను తీవ్రముగా దండించారు. కాని ఉపన్యాసములు ఆగలేదు. దాదాపుగా 50 వేల మంది రైతులు అక్కడికి చేరారు. బరోడా కొంచెం కూడా చలించలేదు. మిలావటీ గ్రామములో అంత ప్రజాసమూహము లేదు. కాని, అక్కడ రైతులు 'పన్ను చెల్లించము' అని ప్రతిజ్ఞ చేశారు. బరోడా నుండి బయలుదేరిన ఈ ఉద్యమము, ఆగ్రా జిల్లాలో చాలా దూరం వేగముగా వ్యాపించింది. శ్రీ కృష్ణదత్త పాలీవాల్, జగన్ ప్రసాద్ రావత్ గారు, ఉల్ఫత్‌సింహ గారు, గంగాసింహ గారు, రణధీర్ కిత్మాకసింహ రామచంద్ర పాలీవాల్, జమునా ప్రసాద్, మున్షీలాల్ గోస్వామి గారు ఈ సత్యాగ్రహ యజ్ఞములో విశేష భూమిక నిర్వహించారు. కాని ఏతమాదపుర్ మరియు పిరోటాబాద్ తహసీలులో 'శ్రీరామమత్త్' గారు (పూజ్య ఆచార్యులవారు) చేసిన పనిని గురించి దేశమంతటా చెప్పకున్నారు.

పోలీసులు నిరంతరం ప్రముఖ నాయకులను పట్టుకొనుటకు ప్రయత్నిస్తూ వుండేవారు, కాని పూజ్య ఆచార్యగారు ఒకప్పుడు బండిలో, మరొకప్పుడు నడచి లేదా ఒంటెమీద యాత్ర చేస్తూ రాత్రులంతా గ్రామ గ్రామాలలో పన్ను ఎగవేత కొరకు ప్రతిజ్ఞా పత్రములు పూర్తి చేయిస్తూ వుండేవారు. ఒకే రాత్రిలో 8,10 గ్రామాల వరకు వెళుతూ ఉండేవారు.

సూర్యోదయానికి పూర్వమే ఆగ్రా చేరి తరువాతి కార్యక్రమానికి రూపురేఖలు తయారుచేస్తూ, విశ్రాంతి తీసుకొని అలసట పోగొట్టుకొనేవారు. ఆ తరువాత అరెస్టుల వరుస ప్రారంభమయింది. దాదాపు ప్రముఖ నాయకులందరు జైళ్లలో వేయబడ్డారు. కాని పూజ్య ఆచార్యులవారు తన పనిని ఆపలేదు. ఇది ఉత్తరప్రదేశ్ సూచనా విభాగము ద్వారా ప్రచురించబడిన 'ఆగ్రా జిల్లా యొక్క సైనిక్ (సంక్షిప్త పరిచయము)' 33వ పుస్తకము నందలి 45 వ పుటలో ముద్రింపబడిన విషయం ఉన్నది ఉన్నట్లుగా ఇవ్వబడింది.

గాంధీ ఇర్విన్ ఒప్పందము మరియు పన్ను నిలుపుదల

గాంధీ గారి ఇర్విన్ ఒప్పందములో ఒక విషయము పన్ను నిలుపుదల మరియు దానివలన రైతులపట్ల ప్రభుత్వ నిర్ణయము కూడా ఉండెను. గాంధీగారు దీనిని గురించి నైనిటాల్ వచ్చారు. అప్పటి గవర్నర్‌తో వారు మాట్లాడారు. పంత్‌గారు కూడా ఇందులో పాల్గొన్నారు. ఆగ్రా జిల్లానుండి లెక్కలు తెప్పించారు. శ్రీరామశర్మ గారు దీని గురించి ఒంటరిగానే గొప్ప పని చేశారు. వారు పన్ను నిలుపుదల చేసిన గ్రామాలలో తిరిగి, రైతులు పేర్లు, పన్ను మొత్తము మొదలైన వాటిని గురించి పూర్తిగా విచారించి, లెక్కలు తయారుచేశారు. అవి ఎంతో విస్తృతముగాను, వివరముగాను, ఉండినవి. వాటిని తీసుకొని రావత్ గారు నైనిటాల్ వెళ్లినప్పుడు పంత్‌గారు కూడా ఆశ్చర్యపోయారు. ఈ పని ఒక గ్రామీణ స్వయం సేవకుడు చేశాడని వారికి తెలిసినప్పుడు వారి ఆశ్చర్యమునకు హద్దు లేకపోయెను. ఆలెక్కల ఆధారముతో ఏరైతులు లేక గ్రామాలు పన్ను ఎగవేత ప్రకటించారో, వారి పన్ను రద్దుపరిచారు. ఇది చూచి ఏ రైతులు ఇందుకు సహకరించలేదో వారు చాలా పశ్చాత్తాప పడ్డారు. వారు దేశద్రోహులని కూడా పిలవబడ్డారు అంతేకాక వారు పన్ను పూర్తిగా కట్టవలసి వచ్చింది.

పూజ్య ఆచార్యులవారు గ్రామములోని రైతుల వెనుకబాటు చూచి చాలా దుఃఖపడ్డారు. వారు ఈ వెనుకబాటు తనమునకు రైతుల అవిద్య మరియు వ్యవసాయమునందు పరంపరానుగతమైన పద్ధతి అనుసరించుటయేయని భావించారు. దీనికొరకు ఒక్క పైసా వెలగల పుస్తకములు అనేకం వ్రాశారు. వాటి ఉద్దేశ్యం ఉన్నతస్థాయి వ్యవసాయము, విత్తనముల రక్షణ, ఎరువుయొక్క శాస్త్రీయ విధానపువాడుక, పంటతెగుళ్ళు, పశువుల రోగాలు, మొదలైన వాటిని గురించి రైతులకు తెలియచేయడం. ఈ పుస్తకములు కేవలము ఇంటింటికి అందించటమే కాక, బజార్లకు వెళ్ళి అమ్ముతుండేవారు. ఎక్కువ పుస్తకాలు ఉచితముగా పోతుండేవి. నష్టమును పూరించుటకు ఏఉపాయము తోచనప్పడు, తన ధర్మపత్ని యొక్క బంగారు గొలుసు అమ్మివేశారు. అయినా ఈ పనిని వారు చాలా కాలం కొనసాగించారు. వారి ఈ తపస్సే రైతుల ఉద్యమంలో వారి అమోఘ విజయానికి ఎంతో ఉపకరించింది.

కలకత్తా సమావేశము మరియు అసన్ సోల్ జైల్

1933లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ సమావేశము కలకత్తా (బెంగాల్) లో ఏర్పాటు చేయబడింది. మహనీయ మదన మోహన మాలవీయ గారిని ఈ సమావేశమునకు అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. దేశమంతటినుండి ప్రజలు కలకత్తా చేరసాగిరి. ఉత్తరప్రదేశ్ నుండి కూడా వేలాది మంది వచ్చారు. ఆగ్రా నుండి 50-60 మంది సత్యాగ్రహులు అక్కడికి ముందుగానే చేరారు. పూజ్య ఆచార్యుల వారు తమ సమూహముతో పాటు కలకత్తాకు బయలుదేరారు. వారితో పాటు శ్రీ జగన్‌ప్రసాద్ రావత్ గారు మరియు శ్రీ గోపాల నారాయణ్ శిరోమణి గారు వున్నారు. ఆగ్రా నుండియే పోలీసులు వారి వెంటబడ్డారు. వీరు

పోలీసులు వెంట వస్తున్నారని గమనించారు. వెంటనే వారు కాన్పూరులోనే రైలు నుండి దిగి, ఫైజాబాద్ వెళ్ళే బండిలో కూర్చొని ఫైజాబాద్ చేరారు. అక్కడ ఫైజాబాద్ జైలులో శ్రీ రాధేశ్యామ్ గారిని (వీరు తర్వాత ఉత్తరప్రదేశ్‌లో స్వాతంత్ర్య పోరాటమునకు సేనాధిపతిగా భాధ్యతను నిర్వహించారు) కలిసారు. తర్వాత కలకత్తాకు బయలుదేరారు. అసన్‌సోల్ స్టేషన్ వద్ద ముందుగానే నియమింపడివున్న పోలీసువారు వీరిని గుర్తించి, అరెస్టు చేసి అక్కడే జైలుకి పంపించారు.

వీరు జైలుకు ప్రాతఃకాలానికే చేరారు. అక్కడ గోరా బేరక్‌లో ఎవరో పెద్ద నాయకుడు ఉన్నారని తెలిసింది. వారు శ్రీ దేవదాస్ గాంధీగారు. మధ్యాహ్నమునకు మహనీయ మాలవీయ, మాత స్వరూపరాణీ, నెహ్రూ, రఫీ అహ్మద్ కిద్‌వాయీ, గోపీనాథ్ శ్రీవాస్తవ, గోవింద మాలవీయ మొదలైన ప్రముఖ నాయకులు కూడా అక్కడికి చేరారు. అక్కడే శ్రీ ఆచార్యుల వారు మదన మోహన మాలవీయగారు చాలా సన్నిహితమైనారు. వారి భావములు ప్రభావము ఆచార్యులవారి పైన చాలా గాఢముగా పడింది. దానిని వారు జీవితమంతా నిర్వహించినారు. మాతా స్వరూపరాణి, నెహ్రూ వీరు చిన్న వయస్సులో ఉన్నందున వీరిని ఎంతో ప్రేమతో చూడసాగారు. 10,12 రోజులు తర్వాత అందరూ అసన్ సోల్ జైల్ నుండి విడుదల అయ్యారు. కలకత్తా ప్రజలు వారికి హృదయ పూర్వక స్వాగతం చెప్పారు.

1932 నుంచి 1936 వరకు ప్రభుత్వ దమన నీతి చాలా తీవ్రరూపం దాల్చింది. దానివలన సత్యాగ్రహ ఉద్యమంలోని శాంతి కాముకులైన నవ యువకులు కుడా హింస వైపు మొగ్గారు.ఒక వైపున ప్రభుత్వము ఉద్యమకారులపై తుపాకీగుండ్ల వర్షం కురిపిస్తున్నది. వారికి జీవిత ఖైదు మరియు మరణశిక్షలు విధిస్తూ వున్నది. మరొక వైపున నవయువకులు కొట్లాటలు, బాంబులు విసురుట, ప్రభుత్వకార్యాలయాలు తగులబెట్టుటకు సిద్ధపడ్డారు. అలాంటి స్థితిలో ఆగ్రా క్షేత్రము ఆ ఉద్యమము నుండి దూరంగా ఎలా వుండగలదు? ఇక్కడ కూడా హింసాత్మక కార్యక్రమములు పోలీస్ స్టేషన్‌లపై బాంబులు విసురుట, పెద్ద ఆంగ్ల అధికారులను తుపాకీగుండ్లకు బలిచేయుట వంటి, పనులు చేయసాగిరి.

ఆగ్రా ఆ రోజులలో టెలిగ్రామ్, టెలిఫోన్‌లకు మొత్తం ఉత్తర భారతదేశంలో విశిష్ఠకేంద్రం. లైన్లుకత్తిరించుట, తంతి వ్యవస్థను నాశనము చేయుటకు, ఒక విప్లవదళము ఏర్పాటు చేయబడినది. అందులో పూజ్య ఆచార్యుల వారు (శ్రీరామ మత్త్) కాకుండా శ్రీ జగన్ ప్రసాద్ గారు, ఉల్ఫత్‌సింగ్ ప్యారేలాల్, శ్యామవర్మగారలు ముఖ్యమైన వారు. వీరందరు రహస్యముగా పని చేస్తూ వుండేవారు. శ్రీ జగన్ ప్రసాద్ రావత్ గారు ముంబై వెళ్ళి, అక్కడి నుండి సురక్షితముగా తీగెలను కత్తిరించుటకు అనేక యంత్రాలు తీసుకొని వచ్చారు. వీటితో తీగెలేకాక స్థంభాలను కూడా సులభముగా కత్తిరించగలిగారు. ఈపని రహస్యంగా సాగుతుండేది. ఒక ప్రదేశంలో ఇద్దరు లేక ముగ్గురు కంటే ఎక్కువమంది స్వయం సేవకులు వుండేవారు కాదు. అందువలన ఎంతో ప్రయత్నము చేసినప్పటికి కూడా, పోలీసులు వారిని పట్టుకోలేక పోయారు. పూజ్య ఆచార్యుల వారు ఒక పర్యాయము తన స్నేహితులతో ఆగ్రా టూడలా స్టేషన్‌ల మధ్య రైలు బండి ఆపి, మొదటి తరగతి మరియు రెండవ తరగతి

రైలు పెట్టెల నుండి ప్రయాణీకులను దించివేశారు. తర్వాత వాటిలో పెట్రోలు చల్లి నిప్పు అంటించారు. ఈ మొత్తము కార్యక్రమాన్ని నిర్వహించిన వారి తెలివితేటలు, సాహసము చూచి అనుచరులు అందరూ ఆశ్చర్యపోయారు. కొద్ది క్షణాల్లో మొత్తం కార్యక్రమము పూర్తి చేసి ఎటుమాయమైనారో ఎవ్వరికి తెలియలేదు. పోలీసువారు వారిని వెంబడించినా వారు మాత్రం దొరకలేదు.

1936 నుండి కాంగ్రెస్ ఎన్నిక మరియు మంత్రి మండలి ఏర్పాటు జేసి, స్వరాజ్యం నడిపించే ప్రక్రియ ప్రారంభమైనది. దాని వలన కార్యకర్తలలో పదవీకాంక్ష కలుగ సాగింది. పూజ్య ఆచార్యుల వారు అప్పుడు కూడా స్వయంసేవకుడు గానే పని చేస్తూ వున్నారు. 1936 లో 2వ ప్రపంచ యుద్ధం ప్రారంభమైనపుడు, కాంగ్రెస్ దానిని తన లాభానికి ఉపయోగించుకో దలచింది. అందువలన కాంగ్రెస్ మంత్రిమండలి రాజీనామా చేసింది. 1940లో కాంగ్రెస్ ఆంగ్లేయులకు 2వ ప్రపంచయుద్ధంలో సహకరించుటకు, స్వరాజ్యము యొక్క షరతు పెట్టింది, కాని ఆంగ్లేయులు నిరంతరము కుట్ర నీతిని ఉపయోగించసాగిరి. అందువలన మనవారు మరల సత్యాగ్రహ మార్గము అవలంబించారు. ఆసమయంలో ప్రభుత్వం "దైనిక్ సైనిక్" మీద అనేక ప్రతిబంధకములు పెట్టింది. అపుడు అనేక మంది నవయువకులు చిన్న చిన్న ఇండ్లలోనే ప్రెస్‌లు పెట్టి ప్రజల భావనల ఆధారంతో చిన్న చిన్న పత్రికలు నడపసాగారు. పూజ్య ఆచార్యుల వారు కూడా విప్లవాత్మక ఉద్యమములతో పాటు ఇక్కడ నుండియే అఖండజ్యోతి మాసపత్రికను ప్రారంభించారు. "అఖండజ్యోతి" మాసపత్రికను మొదటి సంచిక వసంత పంచమి 1940 లో ఫ్రీగంజ్, ఆగ్రా నుండి ప్రారంభమైనది. అది ఇప్పటి వరకు అవిరామముగా నడుస్తూ వస్తున్నది. ఆ కాలంలో దానిలో నిరంతరము విప్లవాత్మక దేశభక్తిని మేలుకొలుపు వ్యాసములు ముద్రిస్తూ వుండేవారు.

సబర్మతి ఆదేశము

పూజ్య ఆచార్యులు వారి స్వతంత్ర సంగ్రామ చరిత్రను గురించి ప్రభుత్వము ద్వారా ప్రచురితమైన పుస్తకము నందు రెండుపర్యాయములు జైలుయాత్రా వివరణ ఉన్నది, కాని పూజ్యగురుదేవులు 'నేను మూడుమార్లు జైలుకు వెళ్ళాను' అని స్వయంగా చెబుతుండేవారు. వారి మరొక స్నేహితుడు (శ్రీ రామసింహ గారు అఖిల భారతీయ స్వతంత్ర పోరాట సైన్యాధిపతి) తన ఉత్తరంలో ఈవిధముగా వ్రాసారు. -' నేను 5 ఆగష్టు 1932న చత్తా బాంబుప్రేలుడులో బందీగా ఆగ్రా జిల్లా జైలుకు పంపబడ్డాను. నేను వెళ్ళేసరికే అక్కడ శ్రీరామ్ బందీగా ఉన్నారు'. దీనినిబట్టి ఆయన 1932 లో జైలుకు వెళ్ళారని, ఒక సంవత్సరము వరకు జైలులో ఉన్నారని తెలుస్తున్నది. ఒకవేళ ప్రభుత్వపు రికార్డులలో శ్రీరామ్ జైలు యాత్ర ఆరు నెలలని చెప్పబడినప్పటికీ, ఆ రికార్డు అసంపూర్ణమే. దాదాపు స్వతంత్ర సంగ్రామ సైన్యాధిపతులందరూ అనేక పర్యాయములు జైలు యాత్రలు చేశారు.

శ్రీ రావత్ గారి మాటలలో "శ్రీరామశర్మ, శ్రీకృష్ణదత్త పాలీవాల్ గారి "దైనిక్ సైనిక్" అను పత్రికలో రచన చేయుచుండిరి. ఇక్కడ నుండియే కాంగ్రెస్ నాయకులతో గాఢమైన పరిచయం కలిగింది. శ్రీరామశర్మగారు బరహాన్ మండల కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా నియమింప బడ్డారు. అందువలన వారు కాంగ్రెస్ ఉద్యమాలలో క్రియాత్మక భూమిక నిర్వహించసాగారు. తన ఈ కార్యక్రమములలో భాగముగా వారు ఉప్పసత్యాగ్రహము మరియు పన్ను ఎగవేత ఉద్యమాలలో పాల్గొను మొదటి శ్రేణికి చెందిన నాయకుడిగా ఉండేవారు. ఈ ఉద్యమముల వలనే వారికి ఒకటిన్నర సం॥ జైలు శిక్ష విధించబడినది. అందులో నేను వారితోపాటు ఒకే గదిలో ఒక సంవత్సరము ఉన్నాను."

ఒకానొక సమయం వచ్చింది. అందులో పెద్ద రాజకీయ నాయకులందరూ ఉద్యమాల వలన అలసిపోతుండిరి. కొంతమంది తమ స్వంత వృత్తులలో లగ్నమవుచుండెడివారు. అప్పుడు శ్రీరామ్ గారు ఒక్కరే వారిని తట్టిలేపి, మరల పోరాటంలో నిలబెట్టేవారు. ఒక విలక్షణమైన విషయమేమనగా, ఏరోజులలో వారు ఈ సత్యాగ్రహములో పాల్గొనుచున్నారో, ఆ రోజులలో పెట్టుబడిదారీ వాదము, జనాభా పెరుగుదల, విద్యా ప్రచారము, కన్యల పట్ల భేదభావము వంటి సమాజ దురాచారములపై కూడా వారు శక్తివంతమైన వ్యాసములు వ్రాస్తుండేవారు. అవి "దైనిక్-సైనిక్" లో క్రమపద్ధతిలో ముద్రింపబడుతుండేవి. వారు భవిష్యద్రష్ట అని కూడా దీనివలన తెలుస్తున్నది. ఈ దేశము యొక్క సామాజిక దురాచారములకు కూడా, రాజకీయ పరతంత్రత ముఖ్య కారణమని భావిస్తూ, సమయము దొరికినప్పుడు పాండిచేరి ఆశ్రమానికి, శాంతినికేతనమునకు కూడా యాత్ర చేశారు. దుర్గమ హిమాలయ యాత్రలు వారి జీవితములో ఒక ఉదాత్తమైన భాగము. అవి వారిని ప్రపంచమందు ఒక గొప్ప ఆధ్యాత్మిక పురుషుడిగా ప్రతిష్ఠింప చేశాయి.

1942 నాటి ఉద్యమము చివరి స్థితిలో ఉండినది. అప్పుడు వారు అనేక పర్యాయాలు సబర్మతి యాత్ర చేసారు. గాంధీ గారికి దగ్గరగా వుండి, ప్రత్యక్ష సేవాధర్మమును నేర్చుకున్నారు. ఈ సమయమున సబర్మతీ ఆశ్రమములో ఉంటున్న శ్రీదుర్గాశంకర ద్వివేది గారు ఈవిధంగా అన్నారు- 'పూజ్య ఆచార్యులవారు వచ్చినపుడు ఇక్కడ దాదాపు నావద్దనే ఉండేవారు. మహాత్మగాంధీ గారు వారియొక్క రైతు ఉద్యమ లాభములను గురించి తెలుసుకున్నారు. వారికి ఈవిధముగా కూడా అనిపించింది. "ఈనాడు ఏ కాంగ్రెస్ స్వతంత్ర పోరాటము సాగించుచున్నదో, అది అధికారము పొందగానే మార్గము నుండి తప్పిపోవచ్చును.

అందువలన స్వతంత్రము లభించగానే కాంగ్రెస్ తన లక్ష్యము పూర్తి అయినట్లుగా భావించి దానిని రద్దుచేయాలి మరియు పరిపాలన అధికారము గొప్ప నాయకులకు అప్పగించాలి" అని.

ప్రసిద్ధి చెందిన కాంగ్రెస్ రాజకీయ నాయకుడు శ్రీ మహావీర్ త్యాగిగారు "నాగోడు ఎవరు వింటారు" (మెరీ కౌన్ సునేగా) అను ఒక పుస్తకము వ్రాసారు. అందులో వారు తన స్వతంత్ర పోరాట సంస్మరణలు వ్రాసారు. ఈ పుస్తకము యొక్క మొదటి సంస్మరణ గాంధీగారి మీద ఉన్నది. వారి బాధను వ్యక్తపరచినారు. చివరి రోజులలో కాంగ్రెస్ రాజకీయవేత్తలు స్వయంగానే వారి మాటలను ఉపేక్షించడం మొదలు పెట్టారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ గారికి పార్లమెంటులో మెజారిటీ ఉన్నప్పటికి, మహాత్ముడు అయిన గాంధీగారు ఏ జవహర్‌లాల్ నెహ్రూగారికి ప్రధానమంత్రి అగుటకు మార్గము చూపించారో, అటువంటి శ్రీ నెహ్రూగారు కూడా వారి మాటలను తిరస్కరించారు. 'రాజనీతితోపాటు ధర్మతంత్రము కూడా లోకశిక్షణ నిర్వహించినప్పడే స్వతంత్రం పరిపూర్ణము అవుతుంది', అని గాంధీగారు అంటూ ఉండేవారు. వారు ఆధ్యాత్మిక శక్తితోనే ఇంతపెద్ద మహాభారత యుద్ధము చేసినారు. ఆశక్తినే వారు సర్వోన్నతమైనదిగా భావించెడివారు. అందులోనే సమాజహితము ఉన్నట్లుగా చూచుచుండేవారు. వారు ఈపని కొరకు పూజ్యఆచార్యుల వారిని తగినవారుగా చూచారు. వారిని ఈక్షేత్రమునందు పనిచేయమని ప్రోత్సహించారు. వీరు వారి ఆజ్ఞను అంగీకరించే, ఆగ్రా నుండి మథురకు వెళ్ళినారు.

సబర్మతీ వలెనే గాయత్రీ తపోభూమి ఆశ్రమమును తయారు చేసారు. స్వతంత్రముగా ప్రెస్ ఏర్పాటుచేసారు."అఖండ జ్యోతి" మాసపత్రికను ముద్రించుట ప్రారంభించారు. దేశమునందలి దాదాపు ఎనిమిది భాషలలో, పది లక్షల సంఖ్యలో ప్రతి నెల

ముద్రించబడుతోంది. కాంగ్రెస్ రాజకీయశక్తి పొందిన లాభములు ఒకవైపు, వారి ధార్మిక సేవలు మరియు లాభములు, రెండోవైపు ముంద్రింప బడుతున్నాయి. రెండిటిని పోల్చినప్పుడు యుగపురుషుడు పరమ పూజనీయ గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య (శ్రీరామమత్త) గారి భావములు వున్నతముగా ఉండేవి. వాని యొక్క సరి అయిన విలువ రాబోవు యుగము కడుతుంది.

తామ్ర పత్రము బహూకరణ

1988వ సం॥లో స్వర్గీయ ప్రధానమంత్రి శ్రీరాజీవ్‌గాంధీ గారు ఇప్పటి వరకు సన్మానము పొందని స్వతంత్ర పోరాట సైనికుల జాడ తెలుసుకొమ్మని అన్ని ప్రాంతీయ ప్రభుత్వాలను కోరారు. అప్పుడు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వము కూడా అన్వేషించి, ఒక దివ్యమైన నక్షత్రమును గుర్తించనే లేదని తెలుసుకొన్నది. ఆయన రాజకీయ అధికారము కొరకు కాకుండా, నిజమైన అర్థములో భారతదేశ స్వాతంత్ర్యము కొరకు పోరాటము చేశారు. 15 ఆగష్టు 1988 నాడు ఐ.ఎ.ఎస్ అధికారి సహరన్‌పూర్ జిల్లా కలక్టరు శ్రీహరిశ్చంద్ర గారు, స్వయంగా హరిద్వార్ చేరి, పూజ్య ఆచార్య శ్రీరామశర్మ గారికి విశిష్ట పరిజనుల సమక్షములో తామ్ర పత్రము బహుకరించారు. స్వతంత్ర పోరాట సేనాని ప్రమాణ పత్రము మరియు పెన్షన్ ఫారములు ఇచ్చారు. పూజ్య గురుదేవులు అందరికి కృతజ్ఞత తెలియచేశారు. వెంటనే వారు అప్పటి 'స్వతంత్ర సేనాని పెన్షన్' సహ కార్యదర్శి శ్రీఅంబికా ప్రసాద్ మిశ్ర గారికి ఉత్తరము కూడా వ్రాశారు.

"మీ ప్రయత్నము విజయవంతమయినది. మా ఇద్దరికి (వారు, వారి ధర్మపత్ని శ్రీమతి భగవతీశర్మ) ఆహారము, వసతి ఇక్కడ లభిస్తున్నాయి. మరల పెన్షన్ తీసుకొని ఏమి చెయ్యాలి? మేము బయటకు ఎక్కడికీ పోవడం లేదు. అలాంటి స్థితిలో "పాస్"

సౌకర్యం కూడా అనవసరమే కదా!

పెన్షన్ మొత్తము 401 రూపాయలు, దీనిని మీరు ఏదయినా ప్రభుత్వ హరిజన సహకారనిధికి ఇప్పించండి.

శుభాకాంక్షలతో

శ్రీరామశర్మ ఆచార్య

అటువంటి స్వతంత్ర పోరాట మహావీరుడు 2 జూన్ 1990 నాడు శాంతికుంజ్ హరిద్వార్‌లో దేహము చాలించారు. "ప్రఖర ప్రజ్ఞ" రూపములో వారి సమాధి నిర్మించబడినది. అది లక్షలాది ప్రజలకు దేశ పునర్నిర్మాణమునకు ప్రేరణ కలిగిస్తూ వుంటుంది. వారి ప్రథమ పుణ్యతిథి సందర్భముగా, 27 జూన్ 1991 రోజున ప్రభుత్వము, వారి గౌరవార్థకముగా ఒక్క రూపాయి తపాలా బిళ్ళ రంగులలో ముద్రించినది. మహానీయ డాక్టరు శంకరదయాళ్‌శర్మ గారు కొత్త ఢిల్లీ తాల్ కటోరా స్టేడియంలో దానిని విడుదల చేశారు. మొదటి రోజున ఆ తపాలా బిళ్ళలు ఖర్చయినంతగా మహామనీషి గాంధీ గారి గౌరవార్థకముగా వెలువడిన తపాలా బిళ్ళలు కూడా ఖర్చు కాలేదని, ఆ విభాగములో పనిచేస్తున్న ఒక ఉన్నతాధికారి చెప్పాడు. ఆరోజున ఆనాటి సుప్రీమ్ కోర్టు ప్రధానన్యాయమూర్తి గౌరవనీయ శ్రీరంగనాథ మిశ్ర గారు, అప్పటి ఉపరాష్ట్రపతి డాక్టర్ శంకర్‌దయాళ్ శర్మ గారు వ్యక్తపరచినభావాలు శ్రీరామశర్మ గారి స్వతంత్ర పోరాట సహకారమునకు హృదయస్పర్శవర్ణనగా ఉండిపోయినాయి. దానిని గురించి వారు తన పుస్తకము "దేశవాణి" లో ఉటంకించారు. ఈకార్యక్రమము యొక్క వీడియో క్యాసెట్ శాంతికుంజ్ ఒక విలువైన సంపదగా భద్రపరచినారు. అది తపస్సులో పునీతమైన ఈ సేనాని సేవలకు ఒక ఉదాహరణ.

స్వతంత్ర పోరాటములో వారి పాత్రగురించి తెలుసుకొనుటకంటే మన బాధ్యత అనేక రెట్లు అధికముగా వున్నది. అనేకమంది వద్ద వారి అనుపమ సంస్మరణలు వున్నాయి. వాటిమీద